# Alluri Sita Rama Raju Birth Anniversary Celebrations

**తేది:04.07.2020**

ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ద్రావిడ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో శాఖాధ్యక్షులు డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు 123వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య టి.అనురాధ గారు హాజరై సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రసంగించారు. విప్లవ వీరుడు భారత స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి నిజమైన దేశభక్తుడని కొనియాడారు. ద్రావిడ విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య ఎన్.సుశీల విశిష్ట అతిథిగా హాజరై మన్యం వీరుడు నిజమైన పోరాట స్ఫూర్తి అని అన్నారు. విద్యాత్మక పీఠాధిపతి ఆచార్య డి.శ్రీనివాసకుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. చరిత్ర శాఖ అధ్యాపకులు ఆచార్య అరవింద కుమార్ అల్లూరి సీతారామరాజుపై ప్రత్యేక ప్రసంగం చేశారు.

ఈ కార్యక్రమాన్ని అధ్యాపక బృందం కోవిడ్-19 జాగ్రత్తలు పాటిస్తూ విజయవంతం చేశారు.



